
చట్టం సాహితీ లోకం 95814 19999

## శివ భక్తి చెరసాల



భక్తితో చేసితిని పరమశివ, నిన్ను నా హృదయంలో బంధనము,
తలచితినే నిన్ను నిరంతరము!

నిత్యము చేసితిని నీ ఆరాధనము,
దర్శించితిని సదా నీ ఆలయము!

నా మనసు విప్పి మాట్లాడిన మొదలాయెను సంగీతము,
మనసు లోని భక్తిని వెలిబుచ్చలేనిది నా హృదయము!

నిన్నే తలచితిని నా మది నందున నిరంతరము,
నిరంతర భక్తితో ఆయెను నా హృదయము కంటకము!

నిను చూచి నాలో వెలువడెను భక్తి కవనము,
వ్యక్తపరచలేక మూగ పోయెనుగా నా భావనము!

నా మనసు గ్రహించెను నీ
ఆ ప్రేమన బందించినది నా హృదయ కారాగారము!

నిన్ను పూర్తిగా నమ్మి ఉంచినది నా హృదయ చెరసాల,
నా కాయమునకు ఎప్పుడు కల్గునో అసలైన విడుదల!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

చట్టం సాహితీ లోకం 95814 19999

## పోచమ్మ తల్లి మాపిల్లల బ్రోవమ్మ



పోచమ్మా మాయమ్మా పుణ్యరాశి పెద్దమ్మా
నీచూపు సోకినంత నీరౌను బాధలమ్మ

పావురాల ఎల్లమ్మ ప్రపత్తులు నీకమ్మా
దీవెనఝరి పారించవె దీనుల కాపాడమ్మ
నీవుంటె మావెంట నిధిసిద్ధులు మాకమ్మ
మావాళ్ళ బాధలన్ని మసిజేయవె మాయమ్మ

చిన్నపిల్ల చింతలన్ని చిటికెలోన త్రుంచమ్మ
మన్నించు మాతప్పు మహంకాళి శరణమ్మ
కన్నవారి కళ్లల్లో సంతోషము నింపమ్మ
చిన్నమ్మ చింతామణి చింతల పోకార్చమ్మ

శిశువేడ్పుల త్రుంచవే మాయమర్మ మెర్గరు
పశుప్రవృత్తి నొంచవే పరమార్థము నెర్గరు
మశూచికావిషాదుల మంత్రాంగమ్మరయరు
దశాదిశమార్చుదువె శంకరుకృప దెల్యరు

రచన:: శంకర్ జీ డబ్బీకార్
ఊరు:: ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

చట్టం సాహితీ లోకం 95814 19999



## సూర్యోదయం

చీకటిని చీల్చుకుంటూ
చిరునవ్వుతో పైకి లేచే సూర్యుడు ు
నిద్ర మత్తును తొలగించి
జగతిని జాగృతంచేస్తాడు.

మేఘాల ముసుగులు తొలగి,
ఆకాశం తామరపూవై తేలిపోతుంది,
కాంతి చారలు వెదజల్లుతూ
దిక్కులన్నీ మెరిసిపోయాయి.

గాలులు మృదువుగా ఊదుతాయి,
పక్షులు గీతాల్ని ఆలపిస్తాయి,
పూలు తలలు ఊపుతాయి,
ప్రకృతిని పులకరింపజేస్తాయి.

నదులపై కిరణాలు నాట్యం చేస్తాయి,
పొలాలపై బంగారు తెర పరుచుకుంటుంది,
తల్లి భూమి చిరునవ్వుతో
పిల్లలను మేల్కొలుపుతుంది.

సముద్ర ఉపరితలంపై
మొదటి కిరణం పడగానే ు
వేల సంవత్సరాల చరిత్రలాగే
నిత్యజీవితం మళ్లీ మొదలవుతుంది.

సూర్యోదయం ు
ఆశకు ప్రతీక,
ఆరంభానికి సంకేతం,
అంతరంగాలకు నూతనగీతం!

ప్రతి ఉదయం చెబుతుంది ు
“లేచి రా! జీవితం ఎదురుచూస్తుంది”
ఆ కిరణాల పిలుపులో
ప్రేరణ, ప్రాణం, పరవశం కలిసిపోతాయి!

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం



చట్టం సాహితీ లోకం 95814 19999

## అతి ఆలోచన నష్టమే...!



చేసే పనిలో
వెళ్లే దారిలో
సాగే కాలంలో
కష్ట సమయంలో
అతి ఆలోచన
అనవసర విశ్లేషణ
తెచ్చును ముప్పు
తప్పదు విపత్తు.
తీసుకొనే నిర్ణయం
కష్టమైనా
ఇష్టమైనా
బాధలు వున్నా
ఆపద సాగినా
భయపడక
వెనుతిరగక
విశ్వాసం తో
ఉత్సాహం తో
ప్రణాళిక తో
గొప్ప ప్రయత్నం తో
ముందుకే సాగాలి
విజయం పొందాలి.

యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు,భద్రాద్రి కొత్తగూడెం

చట్టం సాహితీ లోకం 95814 19999

## ఎవరు దీనికి బాధ్యులు?




శివకేశవులిరువురి ఆరాధనకి పవిత్ర కార్తీకమాసం పుణ్యమని
కార్తీక శుద్ధ ఏకాదశి స్థిరవాసర సంయుక్తంగా వచ్చిందని
ఆపదమొక్కుల వాడైన వేంకటేశ్వరుని దర్శనం
అతి పుణ్యప్రదమని
వైశాఖమాసంలో కట్టిన దేవాలయం
అందరికి అందుబాటులో తొంబది నాలుగేండ్ల ముదుసలి తన స్వంత ఖర్చులతో కట్టాడాని
తెల్లవారుజామున చుట్టుపక్కల గ్రామాలనుండి
అధిక సంఖ్యలో
శ్రీకాకుళం కాశీబుగ్గలో ఉన్న దేవాలయం కి వచ్చి
కోరిన కోర్కెలు తీర్చే వెంకన్న దర్శనానికి వచ్చిన
అనేకమంది ప్రజలు
తగిన ప్రణాళిక బద్ధంగా వ్యవహరించక
తొక్కిసలాటలోజి
తొమ్మిది మంది
అందని అనంతలోకాలకు
అయినవారికి జీవితాంతం కడుపుకోతకు
గురిచేసి వెళ్ళడానికి బాధ్యులు ఎవరు?
కార్యనిర్వాహకులాజి
క్రమశిక్షణ లేని భక్తులా
పోయిన ప్రాణాలు తిరిగి వస్తాయా?
విజ్ఞులు, ప్రాజ్ఞులు ఆలోచించండి...!!

(కాశీబుగ్గలో కార్తీక శుద్ధ ఏకాదశి నాడు జరిగిన సంఘటన చూసి ఆర్ద్రతతో వ్రాసినది)

...........................

కవిమిత్ర, సాహిత్యరత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
(పుష్యమి)
విశాఖపట్నం.



చట్టం సాహితీ లోకం 95814 19999

## అమ్మాయే నవ్వితే,,, ,,,,!!



వెన్నెలలు గుప్పించే చంద్రవదనీ
నవ్వులు పూవుల్లా నక్షత్రాల చమక్కుల్లా
నగవులు విరబూసిన మల్లియలు
పలువరుస తెల్లని చేమంతులు విరబూసిన చందం
నింగిలో చంద్రుని పక్క చంద్రవదనివా,,,,,,
నీ చిరునవ్వులతో కుర్రకారు మతులు పోగొట్టే కలువపూవు సౌందర్యం
ఆ ఆనందాల సోయగాలలో ఓ స్వేతజాతి చకోరి
తెలుపు నూగునూగు వెంట్రుకలు విరబోసుకుని
తెల్లని సన్నజాజులు విరబూసినట్లు దరహాసములు
ఏ దివినుండి భువికి దిగివచ్చిన అప్సరసవో
మతిపోగొట్టే నగవులతో శిల్పి తన కళతో తీర్చిదిద్దిన సజీవ శిల్పానివా,,,,,,,
ఏమి ఆ సురుచిర సౌందర్య సురభామిని
తేనెలూరు ఆ కళ్ళు మచ్చికచేసిన చిరుత కళ్ళలా
నిజంగా ముగ్ధమనోహర సౌందర్యం గాంచినంతనే
కుర్రకారు మతులు తప్పి మూర్ఛనలుబోవుట ఖాయం,,,,,,,
మనోహరీ నగవుల నయాగర జలపాతం
నురగల్లో జలకాలాడే స్వేతజాతి పుష్పమా
,,,,,,,,,,,
నీ అందాల నగుమోముకు ఇదే నా సెల్యూట్

అపరాజిత్
సూర్యాపేట



చట్టం సాహితీ లోకం 95814 19999

## ఆమే సర్వస్వం.. ఆమే ఆమని

ఆమే..సర్వం..ఆమే ప్రపంచం
ఆమె లేని లోకం.. ఊహాతీతం.

ఆమనిని మించిన ఓపిక
ఆమె సొంతం.. భూదేవిలా
మంచిని, చెడునూ భరిస్తుంది.
ఉద్ధరించడానికి నానా పాట్లు
పడుతుంది.నానా చాకిరీ చేస్తుంది.

కూతురుగా కన్న ఇంటిని
కంటి రెప్పలా చూసుకుంటుంది.
భార్యగా మెట్టినింటి
పరువును కాపాడు తుంది.

పుట్టినింట గారాభంగా పెరిగి
మెట్టినింట పనులన్నీ చేస్తూ..
పని మనిషి, వంట మనిషి..
గృహిణి, ఇల్లాలు, తల్లి..గా
అనేక బాధ్యతల్ని చిరు నవ్వుతో
మెట్టినింట సర్వం తానై..చేస్తూ
అందరి మెప్పు పొందాలని
తపిస్తుంది.తపమే చేస్తుంది.
తాను తిన్నా ..లేకున్నా
ఉన్నదాన్ని..ఇంట్లోని
అందరికీ.. పంచుతుంది.
బాధైనా, భారమైనా..
గుండెల్లో దాచుకొని..
వటింట్లో కన్నీరు కార్చుతుంది.

భర్త మొరటోడైనా..తాగుబోతైనా
అత్త రాచి రంపాన పెడుతున్నా
కన్న పిల్లలు చులకనగా చూసినా
బంధువులు రాబంధులై..
సూటి పోటి మాటలతో
పీక్కు తింటున్నా..కష్టాలను
దిగ మింగి.. మెట్టినింటి
పరువును బరువుగా మారకుండా
మోస్తుంది..చూస్తుంది.

“ ఆమె”...వేళా పాళా
లేని “ పని మనిషి “..!
సదా..అందరి ఆనందాన్ని
తన సంతోషంగా భావించే..
మాతృమూర్తి..! మమతల కోవెల.

“ గృహిణే గృహానికి మూల స్థంభం “
( 3-11-2025.. ప్రపంచ గృహిణుల దినోత్సవం)

విజయకుమార్ గడియా
చిత్తూరు.



చట్టం సాహితీ లోకం 95814 19999

## మనసులోనే

నమ్మకమా? అనుమానమా?
స్వర్గమూ, నరకమూ ఎక్కడున్నాయో
ఎవ్వరూ చూపించలేకపోయారు
కానీ మనసు మాత్రం ప్రతీ రోజు చూపిస్తుంది!

మనశ్శాంతి కోల్పోయిన వాడు
నిద్రలోనూ నలుగుతుంటాడు
అతడి అంతరంగం నిప్పుకుండలా దహిస్తుంది
అదే నరకం కాక మరి ఏమిటి?

మరోవైపు
ప్రేమతో పొంగిన చూపులు
క్షమతో మెత్తబడిన హృదయం
తనకంటె తోటివాడి మేలును కోరిన మనసు
అదే స్వర్గం కాదా! అదే పరమానందం కాదా!

జీవితమనేది అనుభవాల పొలం
ఇక్కడ సుఖం కూడా పంటే,
బాధ కూడా పంటే.
విత్తనం నీ ఆలోచనైతే
పంట నీ అనుభవం అవుతుంది.

తృప్తిగా జీవించే వాడి ఒంట్లో ప్రశాంతత,
అహంకారంతో బతికేవాడి ఒంట్లో ఆవేదన
భగవంతుడు న్యాయంగా పంచిన సమాన ధర్మం ఇదే.

నువ్వు నవ్వితే చుట్టూ వెలుగే,
నువ్వు మండితే చుట్టూ చీకటే.
దీన్ని తెలుసుకున్నవాడు జ్ఞాని,
దీనిని మరచినవాడు దుఃఖజీవి.

పువ్వు పరిమళం వెదజల్లాలనుకోదు,
అది దాని స్వభావం
అలాగే జ్ఞాని కరుణను పంచకూడదనుకోడు,
అది అతడి ప్రాణవాయువు.

స్వర్గం నీ కళ్లలోనే ఉంది
నరకం నీ ఆలోచనల్లోనే ఉంది.
భూమి మీదే నీకు రెండింటికీ దారి ఉంది
ఏ దారిలో నడుస్తావో
అదే నీ గమ్యం అవుతుంది.

రామడుగు వేణుగోపాల్
దోహా,ఖతార్ (మంథని)



చట్టం సాహితీ లోకం 95814 19999

## మౌనవీణ రాగం




మూగబోయిన స్వరానికి
మౌనవీణ మేల్కొలిపితే
మదిలోని బావాలు రాగాలై
మల్లెల వాసన సుగందాలవలే!

చూడచక్కని లిపితో శృంగారమై
వీణులకు విందుగా పసందుగా
మురిపాల మూటలు మృధువుగా
దస్తూరి లేని దరఖాస్తు లైతే!

విలువ కట్టలేని విజ్ఞానం
కుదుట పర్చే అజ్ఞానులను
కర్మ సిద్ధాంతం కసురుకున్నా
విడువని ముళ్ల ప్రయాణం!

అంతరాత్మ ప్రభోదమహిమ
అవనిపై చెల్లుబాటు కాకున్న
మనసు లోగిండ్లల్లో దాగలేని
దాగుడు మూతల ప్రయత్నమే!

ప్రకృతిధర్మం కఠినమైన శిలవలే
దారితప్పి ముగవోయి కూచుంటే
మనోధైర్యం మానసిక వత్తిడికి
మందులేని వ్యాధివలె ప్రకటించే!

మనఃసాక్షి సంతకానికి చేరువై
సాన్నిహిత్యం సమతుల్యమై
నుదుటిన కస్తూరి తిలకమై
నూరు వసంతాల సహజీవనం!

డా:ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా.

